# వ్యాస కౌముది



## మనభారతం

డా.వల్లూరుపల్లి శివాజీరావు

## 140
## మహాత్మా గాంధి-47



**మహమ్మద్ అలీ జిన్నా; Direct Action Day**

1876 డిసెంబర్ 25న కరాచీలో జన్మించిన మహమ్మద్ అలీ జిన్నాకు బ్రిటన్ అధీనంలో ఉన్న భారతావ నిని విభజించి మహమ్మదీయులందరికీ ఒక ప్రత్యేకమైన దేశం 'పాకిస్తాన్' ఏర్పడటం తనకు 'జీవన్మర ణ సమస్య' అని పేర్కొనటం జరిగింది.

1945 డిసెంబర్ లో భారత రాజ్యాంగ సభకు జరిగిన ఎన్నికలలో మహ్మదీయులకు కేటాయించ బడిన ప్రతి సీటును ముస్లిం లీగ్ (Muslim League) గెలుచుకుంది. జనవరి 1946లో జరిగిన ప్రాంతీయ (Provincial) ఎన్నికల్లో వాయువ్య భారతావనిలో (North-Western India) ముస్లిం లీగ్ 75% మహ్మదీ యుల ఓట్లను సాధించింది. దీనిని బట్టి ఎన్నికల ఫలితం ముస్లిం లీగ్ "ఉపఖండంలోని మహ్మదీయు లలో పాకిస్తాన్ యొక్క సార్వత్రిక ఆకర్షణను రుజువు చేస్తుంది." అయితే, ఇతర అన్ని ప్రాంతాలలో కాంగ్రె స్ పూర్తి ఆధిపత్యం సాధించింది.

కాని మత ప్రాతిపదికమీద భారత ఉపఖండ విభజనను గాంధీజీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ యనతో పాటు కాంగ్రెస్ పార్టీ సభ్యులందరు ఆంగ్లేయులు భారత్‌ను వదలి వెళ్లాలని (Quit India) పిలు పునిచ్చారు.

అయితే, జిన్నాతో పాటు ఇతర ముస్లిం లీగ్ నాయకులు ముందు "***భారత్‌ను విభజించి తరు వాత క్విట్ చేయండి***" అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్ సహకరించుకుని తాత్కా లిక ప్రభుత్వం ఏర్పరచుకుని, ఆ తరువాత ముస్లిం మెజారిటీ ఉన్న జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా విభజన సమస్యను పరిష్కరించవచ్చు అని గాంధీజీ సూచించారు.

వెంటనే జిన్నా ఈ ప్రతిపాదనను తిరస్కరించి 1946 ఆగష్టు 16న 'Direct Action Day' (ప్రత్యక్ష కార్యాచరణ దినోత్సవం) కోసం పిలుపునిచ్చి ముస్లింలు బహిరంగంగా నగరాల్లో గుమిగూడి, భారత ఉప ఖండాన్ని Islamic, Non-Muslim (ముస్లిమేతర: ***హిందూ***) దేశాలుగా విభజించాలనే తన ప్రతిపాదనకు దేశ ప్రజలు మద్దతు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారు.

**నోఖాలీ (Noakhali) లో అల్లర్లు, హింసాత్మక ఘటనలు**

ఇప్పటి ఆగ్నేయ (Southeastern) బంగ్లాదేశ్ లోని Chittagong Division లోని Noakhali జిల్లాలో 1946 October–November లో హిందువుల మీద దారుణమైన సామూహిక హత్యలు, మానవ అపహరణలు, అత్యాచారాలు జరిగాయి. ఈ జిల్లాకు ఆనుకొనిఉన్న Tipperah జిల్లాలో కూడా అనేక పట్టణాలలో ఈ దా రుణ సంఘటనలు జరిగాయి. ఆ సమయంలో హుస్సేన్ సుహ్రావర్ది (Huseyn Suhrawardy) ఉమ్మడి బెం గాల్ (United Bengal) రాష్ట్రానికి ప్రధాన మంత్రి. ఈ హిందూ వ్యతిరేకి, జిన్నా అనుచరుడి నాయకత్వం లో జరిగిన ఈ హింసాత్మక ఘటనలు హిందువుల ఆస్తుల వినాశనానికి దారితీశాయి.

బెంగాలీ హిందువులమీద జరిగిన అతి దారుణమైన ఘటన అక్టోబర్ 10న (లక్ష్మీ పూజ రోజున) ప్రారంభమయి, ఒక వారం పాటు నిరంతరాయంగా కొనసాగింది. దాపు 50,000 మంది హిందువులు మహ్మదీయుల కఠినమైన నిఘాలో ప్రభావిత ప్రాంతాలలో నిరాశ్రయులయ్యారు. హిందూ స్త్రీల సిందూ రాన్ని బలవంతంగా తీసివేయించారు; పురుషుల చేత 'నమాజ్' చేయించారు. కలకత్తాలోని కొన్ని దేవా లయాలను నేల మట్టం చేయటం జరిగింది.

దీనిని హిందువులు భరించలేక భారతదేశం అంతటా ముస్లింలపై ప్రతీకార హింసకు దారితీ సింది. ఫలితంగా వేలాది మంది హిందువులతో పాటు ముస్లింలు కూడా హత్య చేయబడ్డారు. 72 గంట ల్లో 4,000 మందికి పైగా మరణించగా, 100,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈ అసాధారణ హింస బీ హార్, యునైటెడ్ ప్రావిన్స్ (ఉత్తర ప్రదేశ్), పంజాబ్ (ఇప్పటి భారతావని, పాకిస్తాన్ లోని ప్రాంతాలు) లో వ్యాపించింది. ఈ సంఘటనలు భారతదేశ విభజనకు బీజాలు వేశాయి. ఆ తరువాత రోజులలో కూడా హింసాకాండ కొనసాగటంవల్ల వేలాది మంది మరణించటం, గాయపడటం జరిగింది

గాంధీజీ నవంబర్ 6న నోఖలీకి బయలుదేరి చెప్పులు లేకుండా అల్లర్లు ఎక్కువగా జరిగే ప్రాంతా లను సందర్శించి అచ్చటి ప్రజలను ఈ దారుణమైన హత్యాకాండలను ఆపమని విజ్ఞప్తి చేశారు. ఆ తరు వాత అయన ఏడు వారాల్లో 116 మైళ్ళు నడిచి, 47 గ్రామాలను సందర్శించారు. శ్రీరాంపూర్ గ్రామంలో సగం కాలిపోయిన ఇంట్లో గాంధీజీ తన స్థావరాన్ని ఏర్పరచుకుని జనవరి 1 (1947) వరకు ఉండి హిం దువుల ప్రార్థన సమావేశాలు నిర్వహించారు; స్థానిక ముస్లిం

నాయకులను కలుసుకుని, వారి విశ్వాసా న్ని పొందటానికి ప్రయత్నించారు. ఆయన బస చేసిన సమయంలో కూడా విచ్చలవిడి హింసాత్మక సం ఘటనలు జరిగాయి.

## నూతన రాజ్యాంగ సభ

1946 సెప్టెంబర్ 2 న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ సభ (Constituent Assembly) నుండి నెహ్రూ నేతృత్వంలో 12 మంది సభ్యుల మధ్యంతర తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ అసెంబ్లీ సభలో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీని (మొత్తం సీట్లలో 69 శాతం) కలిగి ఉంది. అసెంబ్లీలో ముస్లిం లీగ్ కు కేటాయించిన స్థానాల లో దాదాపు అన్నిటిని లీగ్ కైవసం చేసుకుంది. కాని నెహ్రూ ప్రభుత్వంలో చేరటానికి జిన్నా పూర్తిగా వ్యతి రేకించటం జరిగింది.

అప్పటి వైస్రాయ్-గవర్నర్ జనరల్ Archibald Wavell ను Constituent అసెంబ్లీని వెంటనే సమావేశపరచి Constitution (రాజ్యాంగం) వ్రాసే పనిని ప్రారంభించాలని కాంగ్రెస్ కోరింది. దీనిలో ముస్లిం లీ గ్ తమ పార్టీ సభ్యులు పాల్గొనాలని లేదా ప్రభుత్వం నుండి రాజీనామా చేయాలని భావించింది. 1946 డిసెంబర్ లో నెహ్రూ, జిన్నా, లియాఖత్ ఆలీ ఖాన్ లండన్ వెళ్లి బ్రిటన్ ప్రభుత్వంతో చర్చలు జరిపారు. చర్చల అనంతరం భారతదేశంలోని ఇష్ట పడని ప్రాంతాలపై రాజ్యాంగం బలవంతం చేయబడదని నిర్ణ యించటం జరిగింది. ఈ నిర్ణయాన్ని కాం గ్రెస్ ఆమోదించినా ముస్లిం లీగ్ నిరాకరించింది. నిరాకరించ టమే గాక డిసెంబరు 1946 నాటికి డొమినియన్ (Dominion) హోదాతో పూర్తి సార్వభౌమాధికారం గల దేశం '***పాకిస్తాన్***' ఏర్పడాలని పట్టుబట్టటం జరిగింది.

1947 జనవరిలో Wavell స్థానంలో బ్రిటన్ ప్రధాన మంత్రి Clement Attlee లూయిస్ మౌంట్ బా టెన్ ను భారత దేశానికి వైస్రాయ్ గా నియమించటం జరిగింది.

## మౌంట్ బాటన్

1900 లో జూన్ 25 న జన్మించిన లూయిస్ మౌంట్ బాటన్ (Louis Mountbatten) అప్పటి బ్రిటన్ King George VI కు దగ్గర బంధువు. ఈయన రెండవ ప్రపంచయుద్ధం సమయంలో South East Asia కు Supreme Allied Commander ఉన్న సమయంలో జపాన్ అధీనంలో ఉన్న బర్మా, సింగపూర్ ను 1945 లో తిరిగి స్వాధీనం చేసుకున్న సైనిక నాయకుడు.

దక్షిణ ఆసియాలో ఆయనకు ఉన్న అనుభవం దృష్ట్యా అప్పటి Labour పార్టీ ప్రధానమంత్రి Attlee మౌంట్ బాటన్ ను 1947లో February 20 న వైస్రాయ్ గా నియమించటం జరిగింది. ఇంగ్లండ్ ప్ర భుత్వం 30 జూన్ 1948లోపు 40 కోట్లకు పైగా జనాభా ఉన్న భారతావని స్వతంత్ర దేశంగా ఏర్పడటానికి అవసరమైన చర్యలను తీసుకోమని ఆయనను ఆదేశించింది. స్వాతంత్రం ఇచ్చే ముందు దేశ విభజను నివారించి అవిభక్త భారతదేశానికే అధికార

బదిలీ చేయటానికి అవసరమైన నిర్ణయాలు తీసుకోమని మౌంట్ బాటన్ కు తెలియజేసింది. 1947 మార్చి 22 న ఢిల్లీ వచ్చిన మౌంట్ బాటన్ రెండు రోజుల తరు వాత వైస్రాయ్ గా బాధ్యతలు స్వీకరించటం జరిగింది.

ఆయన ప్రమాణ స్వీకారం చేసిన రోజునే మహ్మదీయులు అధికంగా ఉండే ఢిల్లీ, బొంబాయి, రావ ల్పిండి, బెంగాల్, ప్రాంతాలలో మతపరమైన అల్లర్లు పెద్ద ఎత్తున జరిగాయి. వీటిని గమనించిన ఈ నూ తన వైస్రాయ్ కి దేశంలో ఉన్న పరిస్థితి చాలా దారుణంగా ఉందని తెలుసుకుని ఆ సంవత్సరం ముగి సేలోపలే భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వటం తప్పని సరి అని తెలిసింది. అయన సలహాదారులు స్వాతంత్ర్యం క్రమక్రమంగా ఇవ్వమని సలహా ఇచ్చినా మౌంట్ బాటన్ త్వరితగతిలో క్రమబద్ధమైన అధికార బదిలీ 1947 సంవత్సరం ముగిసేలోపు ఇవ్వటమే శ్రేయస్కరం అని నిర్ణయించటం జరిగింది. ఆయన దృష్టిలో స్వతంత్రం ఇవ్వటంలో ఆలస్యం చేస్తే దేశంలో అంతర్యుద్ధం తప్పనిసరి.

మౌంట్ బాటన్ ముందున్న సవాలు '**ఐక్య భారతదేశమా**' (United India) లేక '**విభజిత భార తావనా**' (Divided India).

**జిన్నా అనారోగ్య రహస్యం**

జిన్నా ఆరోగ్యం గురించి మౌంట్ బాటన్, గాంధీజీ, నెహ్రూలకు 1947 ఏప్రిల్ లోనే తెలిసి ఉంటే భారతదేశ విభజనను నివారించి ఉండవచ్చు. ఆ సమయంలో ఆ రహస్యం జిన్నా బొంబాయి వైద్యుడు Dr. J.A.L. Patel కు మాత్రమే తెలుసు. ఈ రహస్యం చాలాకాలంగా ఈ ముస్లిం నాయకుడు క్షయ వ్యాధితో బాధప డటం, తద్వారా ఆయనే జీవన్మరణ సమస్యలో సతతమవ్వటం.

మౌంట్ బాటెన్ వైస్రాయ్ గా రాక ముందే జిన్నా ప్రాణాంతకమైన భయంకరమైన ఈ క్షయ వ్యాధి తో బాధపడుతున్నాడు. ఈ వ్యాధి అయన ఉపిరితిత్తులకు పూర్తిగా వ్యాపించింది. అప్పుడు అయన వ యస్సు 70 ఏళ్ళు. ఆ రోజులలో క్షయ వ్యాధి బాధితులు సాధారణంగా శేష జీవితం Sanatorium కు పరి మితమై ఉండేవారు. కాని జిన్నా సామాన్య రోగి కాదు. ఆయన గత పది ఏళ్ల నుంచి ఎల్లప్పుడూ "Will Power, Whiskey and Cigarette" మీదనే జీవించాడు.

వైద్యుడు పటేల్ జిన్నాతో "నీవు ప్రాణాంతక అనారోగ్యంతో బాధపడుతున్నావు" అని చెప్పినప్పు డు ఈ ముస్లింలీగ్ నాయకుడు ఏ మాత్రం కలవరపడలేదు. ఆయన "నా శేష జీవితం 'Sanatorium Bed' కు పరిమితం కాదు. నేను ఎంచుకున్న మార్గంలో నడిచి విజయం సాధించిన తరువాతనే సమా ధిలో చేరతాను. ఇప్పుడు ఈ క్లిష్టమైన పరిస్థితిలో నా కర్తవ్యం ఇండియాలో ఉన్న మహమ్మదీయులను లాభకరమైన మార్గంలో నిలబెట్టటం; నేను బాధపడుతున్న ఈ వ్యాధి నా హిందూ శత్రువులకు తెలిస్తే వారి రాజకీయ దృక్పథం మారవచ్చు. అప్పుడు నేను సమాధిలోకి వెళ్ళే వరకు వేచి ఉండి

ముస్లిం లీగ్ ను మట్టుబెట్టి ఆ తరువాతనే ఆంగ్లేయుల నుంచి తమకు కావలసిన రాజకీయ లబ్ధి పొందుతారు" అని డాక్టర్ పటేల్ కు తెలియజేశాడు.

### అబ్దుల్ గఫార్ ఖాన్; Pashtunistan

1890 ఫిబ్రవరిలో ఇప్పటి పెషావర్ జన్మించిన అబ్దుల్ గఫార్ ఖాన్ జీవితాంతం భారత ఉపఖండంలో హిందూ-ముస్లింల ఐక్యతకు కృషి చేసిన వ్యక్తి. గాంధీజీతో సారూప్య భావజాలం ఉన్నందువల్ల, మహాత్మాతో ఉన్న సన్నిహిత స్నేహం కారణంగా ఆయనకు "సరిహద్దు గాంధీ" (Frontier Gandhi) అనే మారు పేరు ఉంది. పురాతన భారతావనిలో అంతర్భాగమైన పెషావర్ నగరం '**పురుషపుర**' (Puruṣapura) గా ప్రసిద్ధి గాంచింది. ఈ గాంధీజీ ప్రియ శిష్యుడు, కాంగ్రెస్ నాయకుడు పాకిస్తాన్ కోసం జిన్నా పిలుపును పూర్తిగా వ్యతిరేకించాడు

జిన్నా భారతదేశాన్ని విభజించి Muslim-majority Dominion of Pakistan మరియు Hindu-majority Dominion of India గా ఏర్పాటు చేయటం అబ్దుల్ గఫార్ ఖాన్ పూర్తిగా వ్యతిరేకించాడు. ఒక వేళ విభజన అనివార్యమైనప్పుడు 'Pashtunistan' అనే స్వతంత్ర దేశాన్ని ఏర్పాటు చేయమని, లేదా పొ రుగున ఉన్న ఆఫ్ఘనిస్తాన్‌లో విలీనం చేయమని ఆంగ్లేయులను ఆయన కోరటం జరిగింది.

### మౌంట్ బాటన్ విభజన ప్రణాళిక

వాస్తవానికి మౌంట్ బాటన్ భారతదేశాన్ని మూడు ముక్కలు (భాగాలు) చేసి మూడు స్వతంత్ర దేశాలు గా విభజించటానికి ప్రయత్నించాడు. ఈ మూడిట్లో ఒకటి అప్పటి ఉమ్మడి బెంగాల్ (ఇప్పటి బంగ్లాదేశ్ తో కలిపి) ఆయన ప్రణాళికలో 6.5 కోట్ల మంది హిందువులు, మహ్మదీయులు ఉండే 'బెంగాల్ దేశానికి' భారీ ఓడ రేవు ఉన్న కలకత్తా రాజధానిగా ఉంటుంది. ఈ ప్రణాళికకు బెంగాల్ రాజకీయ నాయకులు, హిందువులు మరియు ముస్లింల మద్దతు ఇవ్వమని ఈ వైస్రాయ్ ప్రోత్సహించటం జరిగింది. దీనికి జిన్నా నుంచి పూర్తి మద్దతు ఉంటుందని ఉహించాడు. కాని ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు నెహ్రు, పటేల్ కు మొదట బహిర్గతం చేయలేదు. కొన్నాళ్ల తరువాత ఈ సంగతి తెలుసుకున్న వీరు తీవ్రంగా వ్య తిరేకించారు.

ఈ ప్రణాళికకు మద్దతు లభించకపోవటంతో దేశాన్ని రెండుగా (ఇండియా, పాకిస్తాన్) గాక 12 భాగాలుగా విభజించటానికి ప్రయత్నించటం జరిగింది. ఇవి: బెంగాల్, కాశ్మీర్, పంజాబ్, హైదరాబాద్, 6 రాచరిక రాష్ట్రాలు, ఒక దక్షిణ రాష్ట్రం, ఒక ఈశాన్య రాష్ట్రం (అస్సాం). ఈ విషయం తెలుసుకున్న గాం ధీజీ, నెహ్రు, వల్లభాయ్ పటేల్ తో సహా ఇతర భారతీయ నాయకులు పూర్తిగా వ్యతిరేకించటం జరిగింది. గతంలో ఆంగ్లేయులు రెండు శతాబ్దాల పాటు '**Divide and Rule**' అనే నినాదంతో భారతదేశాన్ని పరి పాలించారు; ఈ నూతన మౌంట్ బాటెన్ ప్రణాళిక '**Fragment and Quit**' అని కాంగ్రెస్ నాయకులు తీ వ్రంగా వ్యతిరేకించి ఈ వైస్రాయ్ ని దేశం వదలి వెళ్ళమని కొందరు పట్టుపట్టారు.

ఈ దశలో మౌంట్ బాటెన్ గాంధీజీతో సమావేశమయినప్పుడు ఆయన అవిభక్త భారతదేశాన్ని కొనసాగించాలని గట్టిగా పట్టుబట్టారు. ఈ లక్ష్యం కోసం మహాత్మా చాలాకాలంగా ప్రజలను సమీకరించా రు. సమావేశంలో జిన్నాను ఆహ్వానించి ప్రభుత్వాన్ని ఏర్పరచటానికి ఆహ్వానించమని వైస్రాయ్ కు సూ చించారు. కాని గాంధీజీ ఆలోచనలు, సలహాలు జిన్నాకు తెలియనీయలేదు మౌంట్ బాటెన్.

ఈ వైస్రాయ్ ఆలోచనలు వేరేగా ఉన్నాయి. ఆయన దృష్టిలో అవిభక్త () భారతదేశం సాధించలేని లక్ష్యం కాబట్టి వీలయినంత త్వరలో దేశాన్ని విభజించి రెండు స్వతంత్ర దేశాలు (ఇండియా, పాకిస్తాన్) ఏర్పాటుచేయాలనే ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఈ విషయం నెహ్రూ, పటేల్, ఇతర కాంగ్రెస్ నాయకులతో మౌంట్ బాటెన్ చర్చించిన తరువాత కాంగ్రెస్‌కు ఆమోదయోగ్యమైన కొత్త ప్రణాళి కను రూపొందించారు. దాని ప్రకారం: ***విభజిత భారతదేశం*** మరియు ***పాకిస్తాన్***.

ఈ నిర్ణయంతో మూడుదశాబ్దాలుగా అవిభక్త భారదేశం కొరకు కృషి చేసి మహాత్మా గాంధీ చేసి న కృషి బూడిదలో పోసిన పన్నీరు అయింది.

ఈ తరుణంలో దేశంలో ఉన్న అనేక రాచరిక రాష్ట్రాలను భారతదేశంతో అనుసంధానం చేసే ప్రక్రియ కూడా ఈ వైస్రాయ్ పరిధిలోనే ఉంది. అవిభక్త భారతదేశంలో దాదాపు 584 రాచరిక రాష్ట్రాలు (Princely States) ఉన్నాయి. వీటికి స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నా బ్రిటీష్ పాలనలో ఉన్న అనుబంధ పొత్తు లకు లోబడి ఉంటాయి. ఈ రాష్ట్రాలు/రాజులు భారతీయ యూనియన్‌లో చేరటం వల్ల ఒనగూడే ప్రయో జనాలను రాజులకు/రాకుమారులకు వైస్రాయ్ తెలియజేసి వారిలో 578 రాజ్యాల అధిపతులను ఒప్పిం చటం జరిగింది. ఈ విషయంలో మౌంట్ బాటెన్ జోక్యం నిర్ణయాత్మకమైంది. కాని మూడు రాచరికపు రా ష్ట్రాలైన హైదరాబాద్, జమ్మూ-కాశ్మీర్, జునాఘడ్ భారతదేశంలో ఐక్యమవటానికి నిరాకరించటంతో భవి ష్యత్తులో ఇండియా-పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధాలకు కారణభూతులయ్యాయి. మిగిలిన 6 రాజ్యాల అధిపతులు నూతన దేశం 'పాకిస్తాన్' లో ఐక్యమవటానికి మొగ్గు చూపారు.

**విభజన తేదీ**

మొదట్లో మౌంట్ బాటెన్ దేశ విభజన జూన్ 1948 జూన్ లో జరగాలని నిర్ణయించటం జరిగింది. కాని పరిస్థితుల మార్పులవల్ల విభజన తేదీ 1947 ఆగస్టు 15 న జరిగితేనే మంచిది అని నిర్ణయించాడు. Cyril Radcliffe అధ్యక్షతన ఏర్పడిన 'సరిహద్దు కమిటీ' (Boundary Committee) అత్యధిక మంది హిం దువులు, సిక్కులు భారతావని వైపున ఉండేటట్లు, వీలైనన్ని ఎక్కువమంది మహ్మదీయులు పాకిస్తాన్ వైపున ఉండేటట్లుగా పంజాబ్, బెంగాల్ వైపున సరిహద్దులు నిర్ణయించింది. దీని ఫలితంగా 1.4 కోటి మంది సరిహద్దులకు బయట ఉండే పరిస్థితి ఏర్పడింది. వీరిలో అత్యధికులు ఈ కమిటీ నిర్ణయాన్ని లెక్కచేయక సురక్షితమైన ప్రాంతాలకు పారిపోయారు.



గాంధీజీతో లూయిస్ మౌంట్ బాటన్,
ఆయన భార్య ఎడ్వినా మౌంట్ బాటన్



1946 నవంబర్ లో Noakhali లో జరిగిన హింసాత్మక
సంఘటనలను సందర్శించిన గాంధీజీ.



లూయిస్ మౌంట్ బాటన్ భారతదేశ విభజన ప్రణాళిక గురించి
నెహ్రూ, జిన్నా మరియు ఇతర నాయకులతో జరిపిన సమావేశం.



గాంధీజీతో మౌంట్ బాటన్ సమావేశం.

***.........సశేషం.......***

***భారతదేశం విభజన తరువాత జరిగిన విషాద పరిణామాలు, గాంధీజీ స్పందన గురించి తదుపరి సంచికలో తెలుసుకుందాము.***

COMMENTS